క్లుప్తంగా

మంచి జరిగితేనే ఓటు వేయండి

ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ కార్చెర్ల



ఖండవల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, నాయకులు

పెరవలి: మండలంలో వైఎస్సార్ సీపీ శ్రేణుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఖండవల్లిలో గత మూడు రోజులుగా ఇంటింటా ప్రచారం ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ ప్రచారంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ మాట్లాడుతూ మీకు గత ఐదేళ్లలో జరిగిన మేలు వివరిస్తూ చెప్పడమే కాకుండా మీకు నిజంగా మేలు జరిగిందంటేనే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఖండవల్లి గ్రామం గత 30 ఏళ్లలో జరగని అభివృద్ధి గత ఐదేళ్లలో చేశామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమంతో పాటు గ్రామంలో సుమారు రూ.60 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. మండలంలోని 18 గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు కలసి ఇంటింటా ప్రచారం చేస్తున్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించండి



వేలివెన్నులో ప్రచారం నిర్వహిస్తున్న భాస్కరరామయ్య

ఉండ్రాజవరం: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ప్రతి ఒక్కరూ ఓటు వేసి వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య అన్నారు. వేలివెన్ను గ్రామంలో గురువారం ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ మద్దతుగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న తేడాను గమనించాలన్నారు. మే 13న జరిగే ఎన్నికలల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనను కొనసాగించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు శిరిగిన శివరాధాకృష్ణ, శిరిగిన వీరవెంకట నరసింహమూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గోపాలపురం: మండలంలో గోపాలపురం, జగన్నాథపురం సబ్‌స్టేషన్ల పరిధిలోని ఆర్‌డీఎస్ఎస్ పనుల నిమిత్తం వ్యవశాయానికి అందించే విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఆయన తెలిపారు.

పట్టణంలో నేడు తలారి ప్రచారం

కొవ్వూరు: పట్టణంలో 9 నుంచి 13వ వార్డు వరకు 17వ వార్డులోను ఎన్నికల ప్రచారం చేయనున్నట్టు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు తెలిపారు.యువకులు, పార్టీ శ్రేణులంతా ప్రచార రథం ముందు మోటారు సైకిళ్లతో ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు మద్దూరులోను, ఆరు గంటలకు పెనకనమెట్ట గ్రామంలోను, ఏడు గంటల నుంచి పశివేదల గ్రామంలోను పర్యటించనున్నట్లు తెలిపారు. పశివేదలలో పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరనున్నట్టు ఆయన తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

మలేరియాను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం



కానూరులో మలేరియాపై ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

పెరవలి: మలేరియా ప్రమాదకమైన వ్యాధిని, దీనిని నిర్లక్ష్యం చేస్తే రోగులు తీవ్ర ఇబ్బందులు గురవుతాయని కానూరు పీహెచ్‌సీ వైద్యురాలు పి.తేజశ్రీ తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం కానూరులో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ మలేరియా ముఖ్యంగా దోమల వలన వ్యాప్తి చెందుతుందని దీని నివారణకు ప్రధానంగా ఇండ్ల వద్ద నిల్వ నీరు ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, రుబ్బురోళ్లలో నీరు లేకుండా చూడాలన్నారు. దోమల నివారణకు ప్రతి గ్రామంలో ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహిస్తున్నామని, వీటి నివారణకు వైద్య సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. మలేరియా సోకితే రోగికి జ్వరం, కాళ్లు వాపులు, రోగం ముదిరితే రోగికి బోధ వస్తుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు హేమరాజు, సూపర్ వైజర్లు సందాని, సత్యేంద్ర కుమార్, రాజ సులోచన, నాగేశ్వరరావు వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఓటు వేసి ఆశీర్వదించండి

- మీ చల్లని దీవెనలు అందించండి
- ఓటర్లను అభ్యర్థించిన హోంమంత్రి తానేటి వనిత
- చీపురుగూడెం, తిమ్మన్నపాలెం, ఆవపాడు, ప్రకాశరావుపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



చీపురుగూడెంలో ప్రచారం చేస్తున్న హోంమంత్రి తానేటి వనిత

నల్లజర్ల: మీ చల్లని దీవెనలు అందించి, ఓటు వేసి ఆశీర్వదించాలని, అఖండ మెజార్టీతో గెలిపించాలని గోపాలపురం వైఎస్సార్ ఎమ్మెల్యే అభ్యర్థి, హోంమంత్రి తానేటి వనిత ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం చీపురుగూడెం, తిమ్మన్నపాలెం, ఆవపాడు, ప్రకాశరావుపాలెం గ్రామాల్లో మంత్రి వనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చీపురుగూడెంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు చెల్లు హరిబాబు, సర్పంచ్ గాలింకి రాంబాబు, శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలోను, తిమ్మన్నపాలెంలో పదిలం సుబ్బారావు, ఉపసర్పంచ్ రాచగర్ల వెంకటరామారావు ఆధ్వర్యంలోను, ఆవపాడులో వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీ, గ్రామకమిటీ అధ్యక్షుడు అచ్యుత వెంకటస్వామి ఆధ్వర్యంలోను, ప్రకాశరావుపాలెంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్తిన నరేష్, కరుటూరి లక్ష్మీగణేశ్వరావు, ఎంపీటీసీ నేకూరి రాజేష్, గౌడకార్పొరేషన్ డైరెక్టర్ మట్టా లక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాలలో మంత్రి వనిత మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగన్ మరోసారి అధికారంలోకి వస్తే రానున్న ఐదేళ్లపాటు సంక్షేమ **పథకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలే జగన్, జగనే ప్రజలు అన్నట్టుగా ఈ ఐదేళ్ల సాగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రం**గాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కూటమితో వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నేతల మాయమాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, బంక అప్పారావు, మద్దిపాటి ప్రసాద్, ముప్పిడి వెంకటరత్నం, ఎంపీటీసీ వామిశెట్టి పావనీకుమారి, లైటింగ్ పండు, కొండబోయిన ఏడుకొండలు, ముత్తిన నాని, శనగన సతీష్, దూలపల్లి రామకృష్ణ, వీర్లపాటి పుల్లయ్య, మలుకుర్తి శ్రీను, కూరపాటి నాగరాజు, జాలాధి రవి, నేతాజీ, కళ్కిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియ పరిశీలన



నిడదవోలు ఆర్వో కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కమలకాంత్ సరోచ్

నిడదవోలు: ఎన్నికల ప్రక్రియను పగడ్బందీగా చేపట్టాలని కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు కమలకాంత్ సరోచ్ సూచించారు. గురువారం నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నిడదవోలులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్, స్ట్రాంగ్‌రూమ్, ఆర్వో కార్యాలయంలో స్వీకరించే నామినేషన్ల ప్రక్రియ విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. కమలకాంంత్ సరోచ్ మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా కొవ్వూరు నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో చేసిన ఏర్పాట్లు, నామినేషన్ దాఖలు ప్రక్రియని పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా నిడదవోలు రిటర్నింగ్ అధికారి ఆర్.వెంకటరమణనాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన కార్యచరణ ప్రణాళికపై వివరించారు. నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ల ప్రక్రియపై ఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్.వెంకటరమణ నాయక్‌ను కమలకంత్ సరోచ్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం.భానుప్రకాష్, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.శ్రీనివాస్, లైజిన్ ఆఫీసర్ ఎస్‌వీవీఎస్ఎన్ మూర్తి, ఎఈఆర్‌ఓలు వి.నాగభూషణం, కె.నవీన్ కుమార్, డి.సుధ తదితరులు పాల్గొన్నారు.

రిటర్నింగ్ అధికారుల పనితీరు భేష్

గోపాలపురం: తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు, కొవ్వూరు, గోపాలపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారుల తీరు బాగుందని ఎన్నికల సాధారణ పరిశీలకులు కమలాకాంత్ సరోచ్ అన్నారు. గురువారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గోపాలపురం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న నామినేషన్ల ప్రక్రియను ఆయన పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఉన్న స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మీ శివజ్యోతి, ట్రైనీ కలెక్టర్ కె.సువర్ణ, తహసీల్దార్ డి వనజాక్షి, డీటీ సాకా కృష్ణ ఉన్నారు.

హామీలు నెరవేర్చాం.. ధైర్యంగా ఓటు అడుగుతున్నాం..

తాడిపూడి, పోచవరం గ్రామాల్లో తలారి వెంకట్రావు ప్రచారం



తాడిపూడిలో ప్రచార రథంపై నుంచి ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు తదితరులు



కొవ్వూరులో ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తున్న తలారి వెంకట్రావు

తాళ్లపూడి: గతంలో ఇచ్చిన హామీలను నేరవేర్చాం, అందుకే ధైర్యంగా మీ ముందుకు వచ్చి ఓటు వేయమని అడుగుతున్నామని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని తాడిపూడి, పోచవరం, రాగోలపల్లి, తుపాకులగూడెం గ్రామాల్లో కార్యకర్తల భారీ మోటారుసైకిల్ ర్యాలీ నడుమ అధిక సంఖ్యలో వచ్చిన నాయకులు, నియోజకవర్గ పరిశీలకులు రాజీవ్ కృష్ణతో కలిసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు ప్రచారం చేశారు. నియోజకవర్గానికి సెంటిమెంట్ అయిన ఈశాన్యంలో ఉన్న తాడిపూడి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ప్రచార రథంపై నుంచి అందరినీ అప్యాయంగా పలుకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పార్టీ అఖండ విజయం సాధించాలని పోచవరంలో సర్పంచ్ కాకర్ల హేమలత హారతి ఇచ్చి స్వాగతం పలికారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీలో గెలిపించాలన్నారు. రెండో సారీ జగన్‌ను సీఎం చేయడం ద్వారా రాష్ట్రం సస్య శ్యామలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు నామా శ్రీనివాస్, కొమ్మిరెడ్డి పరశురామారావు, గండి రాంబాబు, ఎల్లిన శివ, నాయకులు తిరుమలశెట్టి అన్నవరం, తోట రామకృష్ణ, పోసిన శ్రీకృష్ణదేవరాయులు, పిట్టా శ్రీనివాస్, నామా ప్రకాశం, కొలుకుల వెంకన్నబాబు, యాళ్ల బాబురావు, కుంటముక్కల కేశవనారాయణ, వల్లభవెట్టి చిన్ని, కల్లూరి సుబ్రమణ్యం, సాయన సుబ్బారావు, సిరిపురపు మదన్‌మోహన్ రెడ్డి, ఎం దొరబాబు, మండిగ గిరి, మైగాపుల ఆంజనేయులు, సర్దార్, నామా సురేంద్ర, గనిశెట్టి బాంగార్రాజు, సందీప్, ఎం.దమయంతి, నంద, మోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు బూటకపు హామీలకు మోసపోకండి

కొవ్వూరు: బూటకపు హామీలతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు మరోసారి మోసం చేయాలని చంద్రబాబు ప్రయత్నిస్తారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు సూచించారు. పట్టణంలో ఒకటి, రెండు, మూడు, నాలుగు వార్డుల్లో ప్రచార రథంపై ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా యువకులు మోటారుసైకిళ్లలతో ర్యాలీ నిర్వహించారు. ప్రచార రథానికి ముందు యువకుల మోటారు సైకిల్‌ర్యాలీ కొనసాగింది. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, కౌన్సిలర్లు వరిగేటి లలిత కుమారి, తోట లక్ష్మీప్రసన్న, మద్దిపట్ల సాయి గీత, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలన.. సంక్షేమానికి చిరునామా..



జీడిగుంటలో గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు

- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు
- జీడిగుంట, కోరుపల్లి, పెండ్యాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తున్న శ్రీనివాసనాయుడు, గూడూరి

నిడదవోలు రూరల్: పేదల గుండెల్లో గూడు కట్టుకున్న ఏకైక వ్యక్తి సీఎం జగనన్న అని, సంక్షేమానికి చిరునామాగా ఈ ఐదేళ్ల పాలన నిలిచిందని వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని జీడిగుంట, కోరుపల్లి, పెండ్యాల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు సంక్షేమ, అభివృద్ధి పాలనకు అపూర్వంగా మద్దతు పలికారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు శ్రీనివాస్‌నాయుడు, శ్రీనివాస్ కోరారు. ఈ ప్రచారాల్లో వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, రాష్ట్ర నాయకులు ముళ్లపూడి శ్రీనివాస్‌కుమార్ చౌదరి, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, సర్పంచ్ కారింకి అన్నవరం, ఎంపీటీసీ సభ్యుడు ఈరి గంగారావు, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, ఉపసర్పంచ్ బైర్రాజు సత్యరాజు, మాజీ ఎంపీపీ మన్యం సూరిబాబు, పార్టీ నాయకులు ఉప్పులూరి రామకృష్ణాంజనేయులు, మట్టా వెంకటేశ్వరరావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే జగనన్న అజెండా

- మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ
- ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసనాయుడుకి మద్దతుగా ప్రచారం



పట్టణంలోని 3వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ, పార్టీ శ్రేణులు

నిడదవోలు: రాష్ట్రంలో మరోసారి సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని, అభివృద్ధి, సంక్షేమమే జగనన్న అజెండా అని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. పట్టణంలో 3వ వార్డులో గురువారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఐదేళ్లలో పట్టణ ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, పట్టణంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ వైఎస్సార్ సీపీకి మద్దతు తెలపాలని చైర్మన్ ఓటర్లను అభ్యర్థించారు. నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేసిన ఉన్నత విద్యావంతుడు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడుని, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌లకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని ఆయన కోరారు. ఈసందర్భంగా చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ నియోజవర్గంలో రూ.1450 కోట్ల సంక్షేమ పథకాలు ప్రజలకు అందించినట్టు చెప్పారు. అదే విధంగా రూ.670 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రజలు గత ప్రభుత్వానికి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసం గమనించాలన్నారు. సంక్షేమ సారథిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగడ బాలరాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు ముంగండి కృపానందం, కౌన్సిలర్లు ఎండీ షకీరాబేగం, ఎస్‌కే వజీరుద్దీన్, గుర్రం శాంతిశ్రీ, ముంగండి మాణిక్యమాల, ఆకుల ముకుందరావు, ఆలమూరి భారతి, వైఎస్సార్ సీపీ నాయకులు గంగుల గోపియాదవ్, ఎస్‌కే ఖాన్‌భాషా, ఎండీ ఫయాజ్, మెడపాటి రామకష్ణరెడ్డి, తోలేటి కోటి, గుర్రం జెమ్స్, అడపా ఏడుకొండలు, ఆలమూరి రాజ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

నిడదవోలు రూరల్: మండలంలోని కాటకోటేశ్వరం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పాడుతుందని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉనకరమిల్లి, సూరాపురం, కలవలపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షలకు ఉదయం 4 గంటల నుంచి 7 గంటల వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు విడతలుగా విద్యుత్ సరఫరా చేస్తామని, రైతులంతా ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



తాడిపూడిలో సురేంద్రను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు



తాళ్లపూడిలో నామన సత్యనారాయణను పార్టీలోకి ఆహ్వానిస్తున్న తలారి

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాజీవ్ కృష్ణ సమక్షంలో చేరికలు

తాళ్లపూడి: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు సమక్షంలో పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామానికి చెందిన కొవ్వూరు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నామా సురేంద్ర, మండల టీడీపీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అక్కా బత్తుల కరుణకర్, ప్రక్కిలంకకు చెందిన వార్డు మెంబర్ కొడమంచిలి వేణులకు తలారి వెంకట్రావు, నియోజకవర్గ పరిశీలకులు రాజీవ్ కృష్ణల సమక్షంలో పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సుపరిపాలన చూసి టీడీపీలో ఎన్నో ఏళ్లగా ఉన్న వారు పార్టీలో చేరడం జరిగిందన్నారు. నామా సురేంద్ర మాట్లాడుతూ త్వరలో 100 కుటుంబాలతో కలిపి పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, పోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి, సర్పంచ్‌లు నామా శ్రీనివాస్, కొమ్మిరెడ్డి పరశురామారావు, గండి రాంబాబు, నాయకులు తిరుమలశెట్టి అన్నవరం, తోట రామకృష్ణ, పోసిన శ్రీకృష్ణదేవరాయులు, పిట్టా శ్రీనివాస్, నామా ప్రకాశం, సుంకర సత్యనారాయణ, కొలుకుల వెంకన్నబాబు, యాళ్ల బాబురావు, పి.నాని, వల్లభవెట్టి చిన్ని, కల్లూరి సుబ్రమణ్యం, సిరిపురపు మదన్‌మోహన్ రెడ్డి, మండిగ గిరి, మైగాపుల ఆంజనేయులు, ఎం.దమయంతి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు

తాళ్లపూడి: మండల కేంద్రం తాళ్లపూడిలో పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు నామన సత్యనారాయణ, నామన హేమంత్, మైగాపుల రాజారావు, వనిమిరెడ్డి సాయి, వెంపా ఈశ్వర్, కొల్లి ప్రసాద్, కొత్తపల్లి సత్యనారాయణ తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, సర్పంచులు కొమ్మిరెడ్డి పరశురామారావు, గండి రాంబాబు, నాయకులు నక్కా చిట్టిబాబు, గూడా విజయరాజు, బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి సత్యనారాయణ, వంబోలు పోశిబాబు, రామకృష్ణ, పోసిన శ్రీకృష్ణదేవరాయులు, ప్రకాశం, కేశవనారాయణ, బాబూరావు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం



గోపాలపురంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మార్టిన్ లూథర్

కొవ్వూరు: అసెంబ్లీ నియోజకవర్గం నామినేషన్ల ఘట్టం బుధవారంతో ముగిసింది. చివరి రోజు ఏడు నామినేషన్లు దాఖలయ్యాయి. వైఎస్సార్ సీపీ అభ్యర్థి తలారి వెంకట్రావు నాలుగో సెట్టు, ఆయన సతీమణి పరంజ్యోతి రెండో సెట్టు నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవకు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. కొమ్మిరెడ్డి పరశు రామారావు ప్రతిపాదించారు. టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు తరుపున ఐవీ రమణమూర్తి, అనుపిండి చక్రధరరావు నాలుగో సెట్టు, ఆయన సతీమణి సుజాత నాలుగో సెట్టు నామినేషన్లు దాఖలు చేశారు. బహుజన సమాజ్ వాదీ పార్టీ తరుపున చెల్లె కుమారి, స్వతంత్ర్య అభ్యర్థిగా ఆరుగోలను కుమారి మూడో సెట్టు నామినేషన్ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యూలర్) పార్టీ తరుపున కొయ్యా శేఖర్‌బాబు నామినేషన్లు దాఖలు చేశారు.

దేవరపల్లి: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ఘట్టం గురువారం ప్రశాతంగా ముగిసింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మీశివజ్యోతి అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్.మార్టిన్ లూథర్, ఆల్ ఇండియా ఫేవరెట్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా బాతుల శ్రీవేణు, టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు తరపున పార్టీ నాయకులు నాలుగో సెట్ నామినేషన్, జై భారత్ పార్టీ అభ్యర్థిగా ఎం.శ్రీనివాసరావు రెండు సెట్లు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

నిడదవోలులో 16 మంది అభ్యర్థులు 30 సెట్ల అందజేత

నిడదవోలు : నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. స్థానిక తహసీల్దారు కార్యాలయం సమీపంలో ఉన్న రెవెన్యూ గ్రామ చావిడి భవనంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్మింగ్ కార్యాలయంలో ఈనెల 18న ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ 25వరకు కొనసాగింది. వైఎస్సార్ సీపీ, జనసేన, కాంగ్రెస్ వంటి ప్రధాన పార్టీలతో పాటు నియోజకవర్గం మొత్తంలో 16 మంది అభ్యర్థులు 30 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వెంకటరమణనాయక్ తెలిపారు.

గోపాలపురంలో 23 నామినేషన్ల దాఖలు

దేవరపల్లి: గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గం(66 ఎస్సీ)లో 15 మంది అభ్యర్థులు 23 నామినేషన్లు దాఖలు చేసినట్టు రిటర్రింగ్ అధికారి కె.లక్ష్మీశివజ్యోతి గురువారం సాయంత్రం తెలిపారు.

నేటి నుంచి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీలు

నిడదవోలు రూరల్: నిడదవోలు మండలం సింగవరం గ్రామంలోని పెన్మెత్స చందు మైదానంలో శుక్రవారం నుంచి నిడదవోలు ప్రీమియర్ లీగ్ (ఎన్‌పీఎల్)-2 క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్టు అర్గనైజర్ నక్కా వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. చెన్నా త్రినాథ్, కొల్లి ప్రవీణ్‌కుమార్ జ్ఞాపకార్థం నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గాలకు చెందిన క్రీడాకారులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.50 వేలు, ద్వితీయ రూ.35 వేలు, తృతీయ రూ.15 వేలు, 4వ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10 వేలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.